स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत-उज्वल भविष्य Glorious Past-Brighter Future

# అదిహో.. అల్లదిహో.. అమెరికా!

చిటకూరి దీవెన





ఇంకా తెల్లారలేదు....

గణగణగణమంటూ అలారం మోగింది.

కాంపౌండ్ గోడ మీద కునికి పాట్లు పడుతున్న ఎర్రకోడి పుంజు వులిక్కిపడింది. 'పాడు అలారం మంచి కునుకు పాడు చేసింది' అనుకుంటూ రెక్కల్ని టపటపలాడించి 'కొక్కరొక్కో...' అంటూ కూయడం మొదలుపెట్టింది.

అప్పుడే నాలుగ్గంటలయిందా? దీని దుంపతెగ అని గొణుక్కుంటూ అలారం పీస్ పీక నొక్కాడు రామనాథం.అది ఆగింది. అయితే కోడిపుంజు మాత్రం కూస్తూనే వుంది. అది పక్కింటి వాళ్లది కాకుంటే ఈ పాటికి ఎప్పుడో కోసి కూరొండుకు తినేసి వుండేవాడు రామనాథం. నిద్రాభంగం కావడంతో విసుగ్గా కొడుకు గదిలోకి వచ్చి

''లేవరా రాజేష్! అప్పుడే నాలుగంట లయ్యింది. ట్యూషన్‌కి పోవాలి కదా!'' లేపుతు న్నాడు. కళ్లలో విసుగుని నిద్ర మింగేసింది. మధ్య మధ్య ఆవులిస్తున్నాడు అతను.

''రేయ్ లేవరా!''

''ఊ! డాడీ! అయిదు నిమిషాలు!'' అన్నాడు రాజేష్ అటు తిరిగి పడుకుంటూ

'వీడి ట్యూషన్ మాట దేవుడెరుగు వీడిని నిద్రలేపడానికి నేను మరో అయిదు నిమిషాలు నిద్ర మానుకొని ఎదురు చూడాలి!' అనుకొని

''ఊహూ! అయిదు నిమిషాలు కాదు కదా అర నిమిషం కూడా నిద్రపోనీను. ఇదే అమెరికాలో అయితే నీ వయసు వాళ్లు ఇంత సోమరిగా వుండరు'' అన్నాడు. అమెరికా అన్నమాట అప్రయత్నంగా తన నోటరాగానే రామనాథం నిద్ర తక్కున ఎగిరిపోయింది. రెట్టించిన ఉత్సాహంతో నిద్ర లేపడం మొదలు పెట్టాడు.

రామనాథానికి అమెరికా అన్న పదమే ఓ అనిర్వచనీయమైన ఆనందాన్ని కలుగజేస్తుంది. భారత దేశంలో పుట్టినందుకు, అందునా తెలుగువాడిగా పుట్టినందుకు కృంగిపోయే చాలా మంది లాగే రామనాధం కృంగిపోతుంటాడు ఎప్పుడూ ...

కత్తిరించినా లాభం లేకుండా అతుక్కుపోతున్న రెప్పల్ని బలవంతంగా తెరవడానికి ప్రయత్నిస్తూ లేచి కూర్చున్నాడు రాజేష్.

''అమెరికాలో నిన్ను ఎవర్రా ఇంతసేపు లేపేది? నీ అంతట నువ్వే లేచి రెడీ అవ్వాలి మరి. టెంత్‌లోనే నువ్వు ఇలా అయితే కష్టంరా! లే..త్వరగా రెడీ అవ్వు'' అన్నాడు.

రాజేష్ నెమ్మదిగా అడుగులో అడుగేస్తూ బాత్‌రూం వైపు నడిచాడు. నడుస్తూ, రెడీ అవుతూ కూడా నిద్రపోయే వీలు లేనందుకు బాధపడుతూ, మరో పక్క అమెరికా జపంతో పరవశించిపోయే తండ్రిని చూసి 'అసలు ఆ అమెరికాను కనిపెట్టిన కొలంబస్సే నా ముందుకొస్తే ఇప్పుడు నా చేతుల్లో అయిపోయేవాడు! అనుకున్నాడు.

ఇలా ప్రతిరోజూ తెల్లారే అనుకోవడం, బాధపడడం రాజేష్‌కు పరిపాటే! మరోవైపు అమెరికా తన్మయత్వంలో...

'అమెరికాలో మనుషులు అసలెంత సేపు నిద్ర పోతారో! నిద్ర పోతారో లేదో! అయినా సుబ్బరంగా రెండు చేతులా సంపాయించే వారికి నిద్రెందుకు? వీడు అమెరికా పోయింతర్వాతయినా మారతాడో లేదో?'' అంటూ తనలో తానే మాట్లాడుకుంటున్నాడు రామనాథం.

ఈ గోలతో రామనాథం భార్య సుజాతకు కూడా మెలుకువ వచ్చింది.

''అబ్బ మీ అమెరికా గోల అప్పుడే మొదలుపెట్టేశారూ! పాపం వాడిని ఎందుకు కాల్చుకు తింటారు? రాత్రి 12 గంటల దాకా చదివించారుగా! కనీసం అయిదు గంటల సేపయినా నిద్ర లేకపోతే వాడి ఆరోగ్యం ఏమయిపోవాలి? ఈ వయసు పిల్లలు దాదాపు ఎనిమిది గంటలు నిద్ర పోవాలిట. వాడింకా టెన్తే కదా చదువుతున్నాడు. మీరేమో రేపే అమెరికా ఫ్లైట్ ఎక్కించేసేలా వున్నారే!'' అంది చిరుకోపంతో.

''ఇదిగో ఇలాగే వాడిని గారాబం చేసి చెడగొడుతున్నావు'' అన్నాడు.

ఈలోగా రాజేష్ రెడీ అయిపోయి గోనెసంచికి అటు ఇటూగా వున్న బ్యాగునొకదాన్ని రెండు భుజాలకు తగిలించుకొని అందులో స్థలం చాలకేమో చెరో కేజీ వున్న మహా గ్రంథాల్లాంటి పుస్తకాలని రెండింటినీ రెండు చేతులతో బలంగా పట్టుకొని హడావుడిగా పరుగు లాంటి నడకతో వెళ్లబోయాడు. ఇంతలో సుజాత వాడికి హార్లిక్స్ కలిపి తెచ్చింది.

''తాగరా! హార్లిక్స్ తాగిపో! అంతంత బరువు మోస్తావు శక్తి కావాలి కదా!'' అంటూ తాపత్రయపడుతోంది.

''లేదమ్మా! వచ్చిన తరువాత తాగుతాలే! ఇప్పుడు టైంలేదు. ఆలస్యమైతే మాస్టారు ఈ బ్యాగుతోనే గుంజీళ్లు తీయమంటారు'' అంటూ వెళ్లిపోయాడు.

''చూసారా వాడిని– ఉత్త కడుపుతో 8 గంటల వరకూ ఎలా వుంటాడు?'' అంది బాధగా...

''ఏం ఫరవాలేదు! తిండి, నిద్ర, నీళ్లు, పాలు అనుకుంటూ వుంటే ఇక వాడు ఎంసెట్‌లో ర్యాంకు తెచ్చుకున్నట్లే. అమెరికా పోవాలంటే ఆ మాత్రం కష్టపడాల్సిందే'' అన్నాడు.


AN ISO 9001 CERTIFIED COMPANY

With Best Compliments From:



SHARP

Creating confidence

SHARP GRAPHICS PVT. LTD.

"Sharpline" Web Presses

Corp. Office: 36, 1st Floor, Todarmal Road, Bengali Market, New Delhi - 110 001

Tel: 0091-11-23316955/56 Fax: 0091-11-23316957

Email: sharpgraphics@vsnl.net

Sharpgraphics@rediffmail.com

Factory : B-17, Sector-3, Noida - 201 301

Tel.: 0120-2441141, 2546065, 2546066

*Sharpline*

Sharpline - 16, Sharpline - 30 web presses

Tomorrow's Technology - Today

"మీకు చెప్పడమెందే!" అని తలపట్టుకొని వంటింట్లోకి వెళ్లిపోయింది సుజాత.

8 గంటలకంతా వచ్చేశాడు. రాజేష్. అప్పటికే స్కూల్ యూనిఫాంతో సహా రెడీ అయిపోయి వుండడం వల్ల ట్యూషన్ హోంవర్క్ రాసుకుంటున్నాడు.

"వాట్ రాజేష్! ఆర్‌యూ కంప్లీటెడ్ యువర్ హోం వర్క్?" అన్నాడు. హోంవర్క్‌లో పీకల్లోతు మునిగిపోయిన రాజేష్‌తో రామనాథం.

"ఆ నాన్నా అయిపోయింది" అన్నాడు. అంతే రామనాథానికి కోపం నషాళానికి అంటింది. రామనాథం ఎంతటి తప్పయినా క్షమిస్తాడు కానీ పొరపాటునన్నా తన కన్నకొడుకు 'నాన్న' అంటే భరించలేడు

"ఏరా వెధవా! నాన్నా అంటూ తెలుగులో ఏంట్రా? ఆ ముక్క ఇంగ్లీషులో అనలేవూ?" అన్నాడు. కానీ వాడికి బదులిచ్చే తీరిక కూడా లేదు. అయితే సుజాతకు మాత్రం 'మమ్మీ' అంటే సరిపోదు. కమ్మగా 'అమ్మ' అనాలంటుంది.

సుజాత రాజేష్‌కు టిఫిన్ తీసుకొచ్చింది. వాడు దాన్ని దిక్కయినా చూడకుండా గడియారం వంక చూస్తూ రెండు చేతులతో నోట్లో కుక్కుకొని నీళ్ల సహాయంతో మింగే ప్రయత్నంలో వున్నాడు.

"చూడవే వీడు! ఇప్పటికీ సరిగ్గా ఇంగ్లీష్ మాట్లాడలేక పోతున్నాడు. అమెరికాకు పోయినా ఇంతేనా వీడు? అమెరికన్ ఇంగ్లీష్ గడగడా మాట్లాడుతూ, అమెరికా కార్లో, అమెరికా వాడిలా తిరుగుతూ వుంటే..."రామనాథం ఊహల్లో తేలుతున్నాడు.

"అమ్మా!డాడీ!టాటా.." అన్నాడు రాజేష్

"అప్పుడే అమెరికాకా?" అన్నాడు రామనాథం వులిక్కిపడి.

"అబ్బా! స్కూల్‌కి డాడీ!" అనేసి వాడు వెళ్లిపోయాడు.

★★★

ఆరోజు సాయంత్రం ఇంటికి వస్తూనే సుజాతతో చెప్పాడు రామనాథం.

"సుజాతా మా రామారావు చిన్న తమ్ముడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అని చెప్పాగా! అతను నిన్ననే ఇక్కడకి వచ్చినాడంట. వాళ్ల చిన్నాన్న కూతురి పెళ్లికని. నేనోసారి రామారావుతో 'నీ తమ్ముడు వస్తే చెప్పవోయ్ అమెరికా గురించి కాస్త వివరంగా తెలుసుకోవాలి' అని అన్నానులే. అందుకే ఆఫీసుకి ఫోన్ చేసాడు. మరి నేవెళ్లొస్తా"

"ఆ! అతడిని అడిగి అమెరికాలో ఎలా గాలి పీల్చాలి? ఎలా తుమ్మాలి? ఎలా నమలాలో కూడా తెలుసుకుని రండి. ఎప్పుడూ అమెరికా... అమెరికా... అమెరికా! అయ్యో అదేంటి అప్పుడే బయలుదేరుతున్నారు? కాఫీ తాగి టిఫిన్ తిని వెళ్లండి" అంటుంటే...

"ఆ! టిఫిన్ దేముంది? అతనిప్పుడే ఫ్రీగా వున్నాడంట. మళ్లీ అతను బిజీ అయిపోతే నేనెక్కువ సేపు మాట్లాడలేను కదా?" అన్నాడు. రామనాథం- తన తెలివితేటలకు తన జబ్బలను తానే చరుచుకుంటూ..

"సంతోషించాం లెండి!" అంది సుజాత

★★★

మరుసటి రోజు మధ్యాహ్నం భోజనానికి రావడంతోటే ఏవేవో రకరకాల కవర్లు పట్టుకొచ్చి సుజాత చేతికిచ్చి లోపలపెట్టమన్నాడు రామనాథం.

"ఏమిటండీ ఇవి? ఇవాళ విశేషమేమీ లేదు కదా?" అంది అనుమానంగా...

"విశేషమేమీ లేదు గానీ ఇవన్నీ రాజేష్‌కే!"అని ఒక్కొక్కటి తెరచి చూపిస్తూ "ఇది డైనింగ్ టేబుల్ డ్రస్, ఇది బ్రెడ్డు, ఇది జామ్, ఇవేమో ఫోర్కులు, కత్తులూ, స్పూనులూ" అంటూ లిస్టంతా చెప్పాడు.

"ఇవన్నీ ఎందుకు?మన వాడు మామూలుగా బాగానే తింటున్నాడే?"

"అది కాదు నేను నిన్న కలిసానే ఆ అమెరికా ఆయన చెప్పాడు. ఇవన్నీ అమెరికాలో డైనింగ్ టేబుల్ మానర్స్ అని. అందుకే తెచ్చా. ఇప్పటి నుండీ అలవాటు చేస్తే అమెరికాలో వాడు ఈజీగా అడ్జెస్ట్ అయిపోతాడు. అరెరే! నీకసలు చూపించనే లేదు కదూ!" అంటూ జేబులోంచి ఆరు రకాల రంగురంగుల మాత్రల షీట్‌లు బయటకు తీశాడు.

"ఇవేమిటి? ఏమయింది? మీకేమన్నా ఒంట్లో బాగాలేదా? అయినా డాక్టరు ఇన్ని రకాల మాత్రలు


(KIP) KUTBI
INDUSTRIAL PRODUCTS
4-4-109, Lala Temple Street, Behind Vimal Plaza, Pan Bazar, Rani Gunj, Secunderabad-3.
Cell : 9440324598, Ph: 27712566
Dealers & Suppliers of Tralley wheel, Rubber & Hydralic Hose, MS & SS Pipe & Pipe Fittings 'V' Belt, Timing Belt
All Types of Bearing AND General Machinary Supplier



With Best Compliments From

Ph: 27171730
Madhuri Enterprises
Plot No.6, Shop No. 3,
IDA Nacharam 'X' Roads,
Hyderabad - 500 076.
Authorised Dealers for:
CASTRAL INDIA LTD., BPCL
Dealing with: IOC, HPC
Dealers in: All Industrial Lubricant Greases & Cotton Waste Etc.

ఇచ్చాడంటే నాకేదో భయంగా వుంది అంది సుజాత కంగారు పడుతూ''

అయ్యో! పిచ్చి సుజీ! నాకేమీ కాలేదు. ఇవి నాకోసం కూడా కాదు. అన్నీ మన రాజేష్ కోసమే!''అంటుంటే సుజాతకు ఒళ్లంతా చెమటలు పట్టేసి, కుర్చీలో కూలబడిపోయింది. ఆమె ఎందుకలా అయిపోయిందో అర్థం కాక భయపడిపోతున్నాడు రామనాథం. సుజాత మెల్లగా వణుకుతున్న కంఠంతో...

''నిజం చెప్పండి! రాజేష్‌కేమయింది? మీరేదో దాస్తున్నారు'' అంది రామనాథాన్ని అయోమయంగా చూస్తూ.




''రాజేష్‌కా? వాడికేమయింది?'' అన్నాడు.

''మరి వాడికి అన్ని మాత్రలెందుకు?'' అంది అనుమానంగా.

''ఓసి! ఇవా! ఇవి రోగాలకి రొష్టులకి వాడే మందులు కాదే! ఇదిగో ఈ ఆరు రంగుల మాత్రలు ఒక్కోటి ఒక్కో సబ్జెక్టు మీద ఇంట్రస్ట్‌ను పెంచుతాయట! ఒక్కో రంగువి ఒక్కోటి రోజూ వాడితే మన వాడు అన్ని సబ్జెక్టుల్లో మాస్టరయిపోతాడు. అమెరికా వాళ్లే వెతుక్కుంటూ వచ్చి మనవాడిని అమెరికా తీసుకొని పోతారు!!''అన్నాడు వుత్సాహంగా...

సుజాతకు నిజంగా చిర్రెత్తుకొచ్చి ఇంతెత్తులేచింది. రామనాథం మీదకి.

''ఇది కూడా ఆ అమెరికా వాడే చెప్పాడా?'' అని కోపంగా అంటూంటే...

''లేదు లేదు, ఇందాక మా ఆఫీసుకి ఓ మందుల ఫ్యాక్టరీ ఏజెంటు వచ్చినాడులే. అతను చెప్పాడు. ఎంత మేలు కదా? రోజులెంత మారిపోయాయి సుజీ! ఇట్లాంటివే మా కాలంలో వుండుంటే ఈ పాటికి మనమందరం అమెరికాలో వుండేవాళ్లం'' అని మురిసిపోతున్నాడు రామనాథం. సుజాతకి వొళ్లు మరింత మండింది.

''అంటే ఎవడో ఏదో చెప్పాడని అడ్డమైన మాత్రలూ వాడిచేత మింగిస్తారా? రేపొద్దున్న ఇంకె వడన్నా టెక్స్ట్‌బుక్కుల్ని మెత్తగా రుబ్బి వుండగా మింగిస్తే ఆ పుస్తకాల్లోని జ్ఞానమంతా వచ్చేస్తుందని చెబితే అలాగే చేసేలా వున్నారు?'' అంది అక్కసుతో.

కానీ రామనాథం 'అలా ఏమయినా వీలవుతుందా?' అని ఆలోచిస్తున్నాడు.

'దేవుడా! దయచేసి అమెరికాలో అందరూ కాళ్లతో కాక చేతుల్తో నడుస్తారని ఎవరిచేతా చెప్పించకు ప్లీజ్!' అని మనసులో గట్టిగా వేడుకుంది.

★★★

రెండు రోజుల తరువాత ఓ సాయంకాలం ఆఫీసు నుండి హడావుడిగా ఇంటికొచ్చి నేరుగా వంటగదిలో వున్న సుజాత దగ్గరికి పోయి

''సుజాతా!సుజాతా!నాకు జ్ఞానోదయమయింది. ఇన్ని రోజులూ నేనెంత తప్పు చేసానో నాకర్థమైయింది. నా స్నేహితుడొకడు నా కళ్లను తెరిపించాడు'' అన్నాడు.

సుజాత మొహంలో ఒక్కసారిగా వెయ్యి పెట్రోమాక్స్ లైట్లు వెలిగాయి.

'అంటే ఈయన ఇక అమెరికా గోల మానేస్తాడన్నమాట. ఆహా! అనుకొని ఎగిరి గంతేయాలనుకుంది. ఆనందంతో నిశ్చేష్టురాలయిపోయింది. రామనాథం కుదపడంతో తేరుకుంది.

''ఏమిటలా అయిపోయావ్? ఇన్ని రోజులూ మనవాడు పొద్దున్నే లేవడానికి ఇబ్బంది పడుతూ స్కూలు నుండి ఇంటికి వచ్చినప్పటి నుండీ నీరసంగా నిరుత్సాహంగా వుంటూ ఎప్పుడెప్పుడు నిద్రపోదామా? అన్నట్లు వుంటున్నాడు కదా!'' అన్నాడు.

''అవును మరి! నిద్ర చాలకపోతే అలాగే వుంటుంది!'' అంటూ అడ్డుతగిలింది.

''ఆ! అదేం కాదులే! నువ్వట్లా రోజూ అంటూవుంటే నేనూ అవునేమో అనుకునేవాడిని. అది కాదు. లోపమంతా మనం వాడికి పెట్టే తిండిలోనే వుంది. నువ్వు వాడికిష్టమని చపాతీలు, మసాలాలు, గుడ్లు అన్నీ పెడుతున్నావు. అదేనట. అసలయిన లోపం'' అని కాస్త ఊపిరి పీల్చుకొని జేబులోంచి భద్రంగా ఒక కాగితాన్ని తీసి, సుజాతకు చూపిస్తూ

''ఇదిగో ఈ ఫుడ్ టైంటేబుల్ చూడు. ఇది పాటిస్తే మనవాడు షార్ప్ అయిపోయి అందరికన్నా ముందు అమెరికా ఫ్లైట్ ఎక్కేస్తాడు అన్నాడు రామనాథం.

ఆ టైంటేబుల్ ఇలా వుంది...

**ఉదయం:** నానబెట్టిన బఠాణీలు ఒక కప్పు, ఒక గ్లాసుడు పాలు...

**మధ్యాహ్నం:** సరిగ్గా పన్నెండున్నరకి రోకటితో దంచిన దంపుడు బియ్యం 150 గ్రాములు, మరో వంద గ్రాములు, పచ్చికూరగాయల భోజనం.

**రాత్రికి:** మళ్లీ 150 గ్రాముల దంపుడుబియ్యం, 100 గ్రాముల పచ్చి కూరగాయల భోజనం

సుజాత మొహంలో పవర్‌కట్!


With Best Compliments From

Ph: 23079802

UNIVERSAL TRADING CORPORATION

89, Panchaseela Colony,
Opp. Pragathi School,
IDA Gandhi Nagar,
Hyderabad - 500 037

Dealers in : Industrial Oils & Greases and
General Order Suppliers